SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

RNI APTEL / 2018/76380

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 14 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | శనివారం 04-04-2026

★భగవంతుడు రెండు అవకాశాలిచ్చారు...

★ప్రపంచంలో సింగపూర్‌పై అవినీతి ఆరోపణలు జగన్ తప్ప ఎవరూ చేయడంలేదని సీఎం చంద్రబాబు అన్నారు.

★అమరావతి చట్ట బద్ధత జరిగిన వేళ పార్లమెంట్‌లో వైసీపీ అనుసరించిన తీరు, మావిగన్ అంటూ కొత్త ప్రతిపాదనలతో కలకలం రేపిన విధానంపై ఆయన మండిపడ్డారు.

★గుంటూరు జిల్లా అమరావతి నుంచి సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాజధాని కట్టడమంటే నాలుగు ఆఫీసులు కాదన్నారు.

★నవ నగరాలు అభివృద్ధి చెందేలా అమరావతికి రూపకల్పన చేశామని చెప్పారు.

★పార్లమెంట్ నుంచి మట్టిని, పవిత్ర జలాలను ప్రధాని మోడీ తీసుకొచ్చి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.

★పార్లమెంట్ మొత్తం అండగా నిలిచిందని తెలిపారు.

★అమరావతిని అడ్డుకునే ప్రయత్నంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నో అరాచకాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

★కనీసం అమరావతి పేరును కూడా ఎత్తనివ్వకుండా దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

## దేశం మొత్తానిది ఒక దారి..


# వైసీపీది మరో దారి

**జగన్ తప్ప ఇంకెవరూ లేరు**

**వాళ్లు నాశనం చేస్తే.. మేము శాసనం చేశాం**

**తెలంగాణకు నేనెప్పుడూ వ్యతిరేకం కాదు..**

శివరామకృష్ణన్ కమిటీ నివేదిక ఆధారంగా గుంటూరు – విజయవాడ మధ్య రాజధాని ఉంటే బాగుంటుందని అందరూ అన్నారని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రం మధ్యలో ఉన్న ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ ప్రాంతానికి రాజకీయ, సాంస్కృతిక ప్రాధాన్యం ఉందన్నారు. సమృద్ధిగా నీరు, సారవంతమైన భూములు ఉన్నాయని చంద్రబాబు వివరించారు.



ప్రపంచంలో సింగపూర్‌పై అవినీతి ఆరోపణలు జగన్ తప్ప ఎవరూ చేయడంలేదని సీఎం చంద్రబాబు అన్నారు. అమ రావతి చట్ట బద్ధత జరిగిన వేళ పార్లమెంట్‌లో వైసీపీ అనుసరించిన తీరు, మావిగన్ అంటూ కొత్త ప్రతిపాదనలతో కలకలం రేపిన విధానంపై ఆయన మండిపడ్డారు.గుంటూరు జిల్లా **మిగతా 2లో**

## పార్లమెంట్‌లో మా గొంతు నొక్కారు



❄మాపై వివక్ష చూపారు: ఉపరాష్ట్రపతికి వైసీపీ ఎంపీల ఫిర్యాదు

❄అమరావతి చట్టబద్ధత బిల్లు కు పార్లమెంట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. అయితే ఉభయసభల్లోనూ ఈ బిల్లుపై చర్చించేందుకు తగిన సమయంలో ఇవ్వలేదని వైసీపీ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

❄అమరావతి బిల్లుపై తమకు తగినంత సమయం ఇవ్వలేదని పేర్కొన్నారు.

❄వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి రాజ్యసభలో ఏడుగురు ఎంపీలుంటే 5 నిమిషాలే ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.

అమరావతి చట్టబద్ధత బిల్లు కు పార్లమెంట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. **మిగతా 2లో**

### చంద్రబాబు పోరాట ఫలితమే

## అమరావతికి చట్టబద్ధత



⌘రాజధాని అమరావతికి చట్టబద్ధత లభించడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక మైలురాయి అని బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కొనియాడారు.

⌘ఈ విజయం వెనుక వేలాది మంది రైతుల త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని గుర్తు చేశారు.

⌘దేశంలో ఏ రాజధానికి లేని విధంగా పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతుతో అమరావతికి గుర్తింపు రావడం గొప్ప విషయమని ఆయన అన్నారు

రాజధాని అమరావతికి చట్టబద్ధత లభించడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక మైలురాయి అని బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కొనియాడారు. ఈ విజయం వెనుక వేలాది మంది రైతుల త్యాగాలు,**మిగతా 2లో**

### గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా

## ఇప్పుడూ ప్రవర్తిస్తామంటే ఊరుకునేది లేదు

**ఇరిగేషన్ అధికారులు ఇకనైనా తీరు మార్చుకోవాలి**

●ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ అధికారుల తీరుపై మంత్రి నిమ్మల రామానాయుడు సీరియస్ అయ్యారు.

●విధి నిర్వహణలో అలసత్వంపై మంత్రి ఆగ్రహించారు.

●నియోజకవర్గాల వారీగా కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత పనుల అంచనాల తయారీపై అధికారులతో మంత్రి నిమ్మల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ అధికారుల తీరుపై మంత్రి నిమ్మల రామానాయుడు సీరియస్ అయ్యారు. విధి నిర్వహణలో అలసత్వంపై మంత్రి ఆగ్రహించారు. నియోజకవర్గాల వారీగా కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత పనుల అంచనాల తయారీపై **మిగతా 2లో**

### దేశ ప్రతిష్టను దెబ్బతీయడానికి కాంగ్రెస్, వామపక్షాల కుట్రలు



టీమిండియా స్టార్ బ్యాటర్, కేరళ ఆటగాడు సంజూ శాంసన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు.

ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో శాంసన్ కనబరిచిన అద్భుతమైన ఆటతీరును ఆయన కొనియాడారు.

టీమిండియా స్టార్ బ్యాటర్, కేరళ ఆటగాడు సంజూ శాంసన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఇటీవల ముగిసిన **మిగతా 2లో**

### రాజధాని విషయంలో

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీది స్పష్టమైన వైఖరి

**వైఎస్సార్సీపీ కీలక నేతలతో శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్**


●వైఎస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు మరియు ముఖ్య నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

●రాష్ట్ర రాజకీయ, పార్టీ వ్యవస్థాపక అంశాలు, ప్రజా సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై కీలక దిశానిర్దేశం చేశారు.



వైఎస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు **మిగతా 2లో**

## న్యూక్లియర్ వెపన్ వాడితే మ్యాప్‌లో మీ దేశమే ఉండదు



●డ్రాగన్ కంట్రీ చైనా చేసిన కామెంట్స్ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసాయి.

●పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతల వేళ.. ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి చైనా గట్టి హెచ్చరిక జారీ చేసింది.

డ్రాగన్ కంట్రీ చైనా చేసిన కామెంట్స్ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసాయి. పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతల వేళ.. ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి **మిగతా 2లో**

## ‘రోజూ మాట్లాడొద్దు.. రోజుకో మాటొద్దు, ఇదేమీ షో కాదు’



●“ఇది వాళ్ల నిర్ణయం, ఇప్పుడనుకుని ఉపయోగం లేదు”

●ఇరాన్ యుద్ధం విషయంలో సీరియస్ అప్రోచ్ అవసరమని, అది రోజుకొకలా మారకూడదని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయల్ మేక్రాన్ అన్నారు.

ఇరాన్ యుద్ధం విషయంలో సీరియస్ అప్రోచ్ అవసరమని, అది రోజుకొకలా మారకూడదని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయల్ మేక్రాన్ అన్నారు. సంక్షోభంపై అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ పరస్పర విరుద్ధమైన వ్యాఖ్యలు చేయడాన్ని ఉద్దేశించి మేక్రాన్ ఈ సూచన చేశారు. **మిగతా 2లో**

## పునర్నిర్మాణానికి నడుం బిగించండి



●ఇస్లామిక్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సందేశం

●అమెరికా- ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

టెహ్రాన్ : అమెరికా- ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న **మిగతా 2లో**

## అమరావతిపై చంద్రబాబు మాట తప్పారు



❖కులాల కుంపట్లు రాజేస్తున్న చంద్రబాబే పెద్ద సైకో

❖వైయస్ జగన్ గురించి నోటికొచ్చినట్టు వాగితే సహించేది లేదు

❖చంద్రబాబు ప్రోద్బలంతోనే రాజ్యసభలో రేణుకా చౌదరి కమరావతి వ్యాఖ్యలు

❖కాబట్టే ఇంతవరకు ఆమె మాటలను కూటమి నాయకులు ఖండించలేదు

రాజధానిపై చంద్రబాబు మాట మారుస్తున్నారని వైసీపీ నేత శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. **మిగతా 2లో**

➤రూ.915 కోట్ల విలువైన 9 కొత్త ప్రాజెక్టులకు మంత్రి దుర్గేష్ ప్రతిపాదనలు సమర్పణ.. పెండింగ్ లో ఉన్న 6 సాంస్కృతిక ప్రాజెక్టులపై కీలక చర్చలు.. ఆమోదానికి కేంద్ర మంత్రి హామీ

➤తెలుగు సంస్కృతికి,నాటక రంగానికి జాతీయ గుర్తింపు!.. రాజమండ్రిలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, అమరావతిలో పర్యాటక భవన్ ఏర్పాటుకు కేంద్రం సుముఖత

➤అమరావతిలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ,అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటుకు విజ్ఞప్తి

➤విశాఖలో లలిత కళా అకాడమీ ప్రాంతీయ కేంద్రం, ఏపీలో సాహిత్య అకాడమీ ప్రాంతీయ కేంద్రం, ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ బ్రాంచ్ ఏర్పాటుకు అభ్యర్థన.. సానుకూలంగా స్పందన..సాంస్కృతిక పునర్జీవానికి ముందడుగు.. అకాడమీల ఏర్పాటుతో ఏపీ కళాకారులకు అంతర్జాతీయ వేదిక

### అంతర్జాతీయ పర్యాటక హబ్‌గా

## మారుతున్న ఆంధ్రప్రదేశ్!”

**అమరావతిలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ**

**అంతర్జాతీయ డెస్టినేషన్లుగా తిరుపతి,విశాఖపట్నం**

**‘మూడు ముక్కలాట’కు పార్లమెంట్ సాక్షిగా చరమగీతమాడాం**

అమరావతికి పార్లమెంట్ చట్టబద్ధత కల్పించడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షంఐదేళ్ల చీకటి పాలన అంతమైంది.. అమరావతికి పట్టిన గ్రహణం వీడింది:మంత్రి కందుల దుర్గేష్ జగన్ ‘మూడు ముక్కలాట’కు పార్లమెంట్ సాక్షిగా చరమగీతం పాడాం:మంత్రి కందుల దుర్గేష్ అమరావతి రైతులు, మహిళల 1600 రోజుల పోరాటానికి దక్కిన చారిత్రాత్మక



గౌరవం ఇది:మంత్రి కందుల దుర్గేష్ జగన్ విధ్వంసం చేస్తే..**మిగతా 2లో**

## వాళ్లు మాకు నీతులు చెబుతారా..?



⏩వ్యక్తులు శాశ్వతం కాదు.. వ్యవస్థలు ముఖ్యం

⏩అమరావతిలో అధిక వ్యయం చేస్తున్నారని వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి బుధవారం లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు.

⏩రుషికొండ ప్యాలెట?సకు రూ.500 కోట్లు ఖర్చుపెట్టారు.. ఎన్‌జీటీ మాపై మరో రూ.200 కోట్లు ఫైన్ వేసింది.

అమరావతిలో అధిక వ్యయం చేస్తున్నారని వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి బుధవారం లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై **మిగతా 2లో**

## న్యూక్లియర్ వెపన్ వాడితే మ్యాప్‌లో మీ దేశమే ఉండదు

చైనా గట్టి హెచ్చరిక జారీ చేసింది.ఒకవేళ ఇజ్రాయెల్ పొరపాటున అణ్వాయుధాన్ని ప్రయోగిస్తే.. ఇకపై ఆ దేశం ప్రపంచ పటంలోనే ఉండదంటూ చైనా ఇచ్చిన సీరియస్ వార్నింగ్ అంతర్జాతీయ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ముదురుతున్న తరుణంలో చైనా తీసుకున్న ఈ స్టాండ్ అత్యంత కీలకమైనదిగా మారనుంది.మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్ తన దూకుడును పెంచుతున్న కొద్దీ, అగ్రరాజ్యం అమెరికా దానికి మద్దతుగా నిలుస్తోంది. అయితే చైనా మాత్రం ఇరాన్, అరబ్ దేశాలకు పరోక్షంగా సపోర్ట్ చేస్తూ.. ఇజ్రాయెల్‌ను కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా ఇజ్రాయెల్ వద్ద ఉన్న అణ్వాయుధ సంపత్తిపై చైనా రక్షణ రంగ నిపుణులు దౌత్యవేత్తలు ఘాటుగా స్పందిస్తున్నారు. అణ్వాయుధాల వినియోగం అనేది కేవలం ప్రాంతీయ సమస్య కాదని, అది మొత్తం మానవాళికే ముప్పు అని చెబుతూనే.. అణుబాంబు వాడితే ఇజ్రాయెల్ మనుగడనే తుడిచిపెట్టేస్తామనే సంకేతాలను చైనా పంపింది.ఈ హెచ్చరిక వెనుక చైనా దౌత్య వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. పశ్చిమాసియాలో అమెరికా ఆధిపత్యానికి గండికొట్టడం, ఇస్లామిక్ దేశాల్లో తన పరపతిని పెంచుకోవడమే లక్ష్యంగా చైనా ఈ వ్యాఖ్యలు చేసినట్లు విశ్లేషకులు అంటున్నారు.

## 'రోజూ మాట్లాడొద్దు.. రోజుకో మాటొద్దు, ఇదేమీ షో కాదు'

"ఇది షో కాదు. మనం యుద్ధం గురించి, శాంతి గురించి, ప్రజల జీవితాల గురించి మాట్లాడుతున్నాం" అని దక్షిణకొరియా పర్యటనలో మేక్రాన్ జర్నలిస్టులతో వ్యాఖ్యానించారు."మీ విధానం సీరియస్‌గా ఉండాలంటే మీరు నిన్న చెప్పినదానికి వ్యతిరేకమైనది ఇవాళ చెప్పకూడదు""మీరు ప్రతిరోజూ మాట్లాడకపోవడం మంచిది. అంతా ప్రశాంతంగా జరిగేలా చూడాలి" అని మేక్రాన్ సూచించారు.ఇరాన్‌లో అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధంపై అడిగిన ప్రశ్నలకు మేక్రాన్ సమాధానమిచ్చారు. ఈ ప్రాంతంలో కొన్ని అమెరికా ఆపరేషన్లకు ఫ్రాన్స్, ఇతర యూరప్ దేశాలు మద్దతిస్తున్నాయి కానీ యుద్ధంలో నేరుగా పాల్గొనడం లేదు. యుద్ధానికి వెళ్లాలని అమెరికా, ఇజ్రాయెల్ తమంతట తాముగా నిర్ణయించుకున్నాయని మేక్రాన్ అన్నారు.సంక్షోభంపై ట్రంప్, ఆయన యంత్రాంగం మిశ్రమ సందేశాలు పంపిస్తున్నారు. కాల్పుల విరమణ దగ్గరలో ఉందని కొన్ని సందర్భాల్లో చెప్పారు. యుద్ధం ఇప్పటికే గెలిచామని, అమెరికా ఇంకా యుద్ధం కొనసాగిస్తుందని మరికొన్ని సందర్భాల్లో చెప్పారు.నేటోలో అమెరికా కొనసాగడంపై పునరాలోచన చేస్తున్నామన్న ట్రంప్ ఇటీవలి వ్యాఖ్యలపై కూడా మేక్రాన్ స్పందించారు."నేటో వంటి కూటములు చాలా విలువైనవి. వాటిమీద చాలా నమ్మకముంటుంది.

## పునర్నిర్మాణానికి నడుం బిగించండి

మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశవ్యాప్త కార్యక్రమం చేపట్టాలని నిర్దేశించారు. ఇస్లామిక్ గణతంత్ర దినోత్సవం, జాతీయ ప్రకృతి దినం సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన ఒక సందేశం విడుదల చేశారు. అమెరికా-ఇజ్రాయిల్ తమ దేశంపై కొనసాగిస్తోన్న నీచమైన, దురాక్రమణ దాడులను మొజ్తాబా తీవ్రంగా ఖండించారు. ఇరాన్ అభివద్ధిని విస్తరించడం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఇరాన్‌లోని మినాబ్ పాఠశాలపై జరిగిన దాడి గురించి మొజ్తాబా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఘటనలో 186 మంది ప్రాణాలు కోల్పోయారని, వీరికి నివాళిగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.టెహ్రాన్ : టెహ్రాన్‌పై అమెరికా- ఇజ్రాయిల్ సంయుక్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి.

## పార్లమెంట్‌లో మా గొంతు నొక్కారు

అయితే ఉభయసభల్లోనూ ఈ బిల్లుపై చర్చించేందుకు తగిన సమయంలో ఇవ్వలేదని వైసీపీ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ కు ఫిర్యాదు చేశారు. అమరావతి బిల్లుపై తమకు తగినంత సమయం ఇవ్వలేదని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి రాజ్యసభలో ఏడుగురు ఎంపీలుంటే 5 నిమిషాలే ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఇద్దరు ఎంపీలుంటే 20 నిమిషాలు సమయం కేటాయించారని తెలిపారు.అమరావతికి తాము వ్యతిరేకం కాకపోయినా దుష్ప్రచారం చేస్న?న్నారని చెప్పారు. ఇక బిల్లులో రైతులకు చేసే న్యాయంపై క్లారిటీ ఇవ్వలేదని ఉపరాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు. గుంటూరు-మచిలీపట్నం కారిడార్‌ను అభివృద్ధి చేయాలని జగన్ కోరినట్లు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు వైసీపీ ఎంపీలు తెలిపారు.రాజధాని అమరావతి బిల్లుపై పార్లమెంట్‌లో జరిగిన చర్చలో తమకు సరైన ప్రాతినిధ్యం కల్పించలేదని వైసీపీ ఎంపీలు ఆరోపించారు. రాజ్యసభలో తమ పార్టీకి ఏడుగురు ఎంపీలు ఉన్నప్పటికీ, కేవలం 5 నిమిషాలు మాత్రమే సమయం ఇచ్చారని వారు ఉపరాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు. అదే సమయంలో కేవలం ఇద్దరు ఎంపీలు ఉన్న తెలుగుదేశం పార్టీకి మాత్రం 20 నిమిషాల సమయం కేటాయించడాన్ని వారు తప్పుబట్టారు.తాము అమరావతికి వ్యతిరేకం కాదని, కానీ తమపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని వైసీపీ ఎంపీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లులో రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు జరిగే న్యాయంపై ఎటువంటి స్పష్టత లేదని వారు పేర్కొన్నారు. గుంటూరు - మచిలీపట్నం కారిడార్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాలని జగన్ కోరిన విషయాన్ని వారు ఉపరాష్ట్రపతికి వివరించారు.చట్టసభల్లో తమ గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని, సంఖ్యాబలం ఉన్న పార్టీలకు తగిన సమయం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. రాజధాని విషయంలో తాము సూచించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

## చంద్రబాబు పోరాట ఫలితమే అమరావతికి చట్టబద్ధత

పోరాటాలు ఉన్నాయని గుర్తు చేశారు. దేశంలో ఏ రాజధానికి లేని విధంగా పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతుతో అమరావతికి గుర్తింపు రావడం గొప్ప విషయమని ఆయన అన్నారు.అమరావతికి పునాది వేసిన నాటి నుండి ప్రధాని మోదీ రాజధానికి అండగా నిలుస్తున్నారని మాధవ్ పేర్కొన్నారు. శంకుస్థాపన సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న పుణ్యక్షేత్రాల నుంచి పవిత్ర జలాలు, మట్టిని తీసుకురావడం ద్వారా ప్రతి భారతీయుడిని ఈ నిర్మాణంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తోందని, భవిష్యత్తులో ఇది ప్రపంచ స్థాయి నగరంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రాజధాని కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషిని మాధవ్ ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా 2019 నుంచి 2024 వరకు ఎన్నో అడ్డంకులు, ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా అమరావతి కోసం ఆయన చేసిన పోరాటం ఫలితమే ఈ రోజు ఈ చట్టబద్ధత అని కొనియాడారు. రాజధాని ఎంపిక కమిటీలో సభ్యుడిగా పనిచేసే అవకాశం రావడం తనకెంతో గర్వకారణమని అన్నారు.అమరావతిపై అమరేశ్వరుడి ఆశీస్సులు ఉన్నాయని, అందుకే ఎన్ని కుట్రలు జరిగినా చివరకు న్యాయమే గెలిచిందని మాధవ్ వ్యాఖ్యానించారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో భాగస్వాములైన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో అమరావతి దేశానికి ఆదర్శంగా నిలిచే గొప్ప రాజధానిగా రూపుదిద్దుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమరావతిపై చంద్రబాబు మాట తప్పారు

అమరావతిని రెండేళ్లలో పూర్తి చేస్తానన్న వ్యక్తి, ఇప్పుడు అది 'నిరంతర ప్రక్రియ' అనడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. శ్రీకృష్ణ, శివరామకృష్ణన్ కమిటీలు అమరావతిని రాజధానిగా చెప్పలేదని, కేవలం ఇన్సైడర్ ట్రేడింగ్ కోసమే చంద్రబాబు కమిటీల పేర్లు వాడుతున్నారని ఆరోపించారు.అమరావతిని 'దేవతల రాజధాని' అంటున్న బాబు, పరమశివుడు తిరుగాడిన కర్నూలుకు హైకోర్టు రాకుండా అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. రాయలసీమ ప్రాజెక్టులను తాకట్టు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ భవనం చదరపు అడుగు రూ. 4 వేలకు కడితే, అమరావతిలో రూ. 12 వేలు ఎందుకు ఖర్చు చేస్తున్నారని నిలదీశారు. ప్రస్తుతం ఉన్న నగరాలను ఈ సొమ్ముతో అభివృద్ధి చేస్తే ఎంతో సంపద సృష్టించేవాళ్లమన్నారు. విట్, ఎస్ఆర్ఎం వంటి ప్రైవేటు సంస్థల కోసం వెంపర్లాడే బాబు, జగన్ తెచ్చిన 17 మెడికల్ కాలేజీలను నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు.మిగతా రాష్ట్రాల్లాగే మనకూ ఒక మంచి నగరం ఉండాలని వైజాగ్ గురించి జగన్ చెబితే నానా యాగీ చేశారని విమర్శించారు. విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం వంటి నగరాలను తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేసే అవకాశం ఉన్నా చంద్రబాబు పట్టించుకోలేదని మండిపడ్డారు. చట్టబద్ధత పేరుతో అమరావతిని కేంద్రం చేతుల్లో పెట్టి రాష్ట్రానికి అన్యాయం చేశారని మండిపడ్డారు.అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలని భావించి మావిగన్ తో గ్రోత్ ఇంజిన్ గా మార్చాలని సూచించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గురించి నోటికొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని వైయస్సార్సీపీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు.

## వాళ్లు మాకు నీతులు చెబుతారా..?

లోకేశ్ తీవ్రంగా స్పందించారు. 'రుషికొండ ప్యాలట?సకు రూ.500 కోట్లు ఖర్చుపెట్టారు.. ఎన్‌జీటీ మాపై మరో రూ.200 కోట్లు ఫైన్ వేసింది. ఒక వ్యక్తి బతకడానికి రూ.700 కోట్లు పెట్టి ప్యాలెస్ కట్టారే.. అప్పుడు వారికి అధికంగా ఖర్చుచేస్తున్నామనే ఆలోచన రాలేదా? చదరపు అడుగు రూ.4 వేలు అన్న చర్చ అప్పుడు ఏమైంది? వారు మాకు నీతులు చెబుతారా? మేం ముఖ్యమంత్రి కోసం ఇల్లు కట్టడం లేదు. రాజధాని కట్టేది వ్యక్తుల కోసం కాదు.. 5 కోట్ల ఆంధ్రుల కోసం' అని స్పష్టం చేశారు.అమరావతి రైతులు హాయిగా నిద్రపోగలుగుతున్నారని ప్రధానితో భేటీ సందర్భంగా ఆయనకు తాను చెప్పానని లోకేశ్ వెల్లడించారు. మీ కృషి, ప్రోత్సాహం వల్లే బిల్లు ఆమోదం పొందిందంటూ 5 కోట్ల మంది ఆంధ్రుల తరపున ధన్యవాదాలు తెలిపానన్నారు. మీ సహకారం వల్లే అమరావతి, పోలవరం, గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి అనేక ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని చెప్పినట్లు తెలిపారు. ఇందుకు ప్రధాని స్పందిస్తూ.. 'వ్యక్తులు, అధికారం శాశ్వతం కాదు, వ్యవస్థలు శాశ్వతం. ఆ వ్యవస్థలను మనం పటిష్ఠంగా ముందుకు తీసుకెళ్లాలి. వ్యవస్థలు దెబ్బతింటే దేశం నష్టపోతుంది. ఇది కరెక్టు కాదు' అని లోకేశ్‌కు చెప్పారు. 'భోగాపురం విమానాశ్రయ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి.. మీరు రావాలని నేను కోరగా.. తప్పనిసరిగా వస్తానని ఆయన హామీ ఇచ్చారు. మీరంతా హ్యాపీగా ఉన్నారా అని అడిగారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు, అమరావతి రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పాను. 2014లో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉండి ఏపీకి ప్రచారానికి వచ్చినపుడు.. రాష్ట్ర విభజనపై మాట్లాడుతూ.. బిడ్డను బతికించి తల్లిని చంపేశారని ఆయన అన్నారు. ఇప్పటికీ ఆయన ఆ మాటలను గుర్తుపెట్టుకున్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని సొంతకాళ్లపై నిలబడేవరకు ఆదుకోవాలని ఆయన భావిస్తున్నారు. చంద్రబాబు టెక్నాలజీలో వెరీ గుడ్, ఆయన అనుకుంటే ఏదైనా సాధిస్తారు, ప్రాజెక్టులన్నీ గ్రౌండ్ చేస్తే.. దేశానికి తిరిగి మీరు కంట్రిబ్యూట్ చేయగలుగుతారని మోదీ చెప్పారు, ఆర్థిక కార్యకలాపాలను వేగవంతంచేసి ముందుకెళ్లాలని సూచించారు' అని లోకేశ్ వివరించారు.

# దేశం మొత్తానిది ఒక దారి.. వైసీపీది మరో దారి

అమరావతి నుంచి సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాజధాని కట్టడమంటే నాలుగు ఆఫీసులు కాదన్నారు. నవ నగరాలు అభివృద్ధి చెందేలా అమరావతికి రూపకల్పన చేశామని చెప్పారు. పార్లమెంట్ నుంచి మట్టిని, పవిత్ర జలాలను ప్రధాని మోడీ తీసుకొచ్చి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. పార్లమెంట్ మొత్తం అండగా నిలిచిందని తెలిపారు. అమరావతిని అడ్డుకునే ప్రయత్నంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నో అరాచకాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం అమరావతి పేరును కూడా ఎత్తనివ్వకుండా దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మూడు రాజధానులు అంటూ ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఇప్పటికీ అమరావతిపై వైసీపీ తీరుమార్చుకోలేదని చంద్రబాబు పేర్కొన్నారు.అమరావతి కోసం రైతులు పోరాటం చేస్తే వారిని పెయిడ్ ఆర్టిస్టులతో పోల్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయ స్థానాల వల్లే అమరావతి కాపాడబడిందన్నారు. ప్రజాభిప్రాయం మేరకే పార్టీలు నడుచుకోవాలని, కానీ వైసీపీ మాత్రం భిన్నంగా వ్యవహరించిందని తెలిపారు. విశాఖ రాజధాని అని వైసీపీ చెబితే అక్కడే కూటమికి మెజార్టీ సీట్లు వచ్చాయన్నారు. మూడు రాజధానుల్లోనూ ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పారని ఎద్దేవా చేశారు. అమరావతి బ్రాండ్ ను దెబ్బతీసేలా చాలా కార్యక్రమాలు చేశారని వైసీపీ నాయకులపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు.అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం దక్కడంపై సీఎం చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన..అమరావతి బిల్లు ఆమోదం ప్రజా విజయమని, ప్రజా రాజధానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షాకు, లోక్ సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్ కు ధన్యవాదాలు తెలిపారు. బిల్లుకు మద్దతిచ్చిన అన్ని పార్టీలకు అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు వైసీపీ మినహా అన్ని పార్టీలూ మద్దతు తెలిపాయన్నారు. దేశంలో అన్ని పార్టీలది ఒకదారైతే.. వైసీపీది మరోదారని దుయ్యబట్టారు. వైసీపీ నేతలు రాష్ట్ర ప్రజలతో ఓట్లు వేయించుకుని ద్రోహం చేశారని విమర్శించారు.రాష్ట్రం నాశమైపోయినా ఫర్వాలేదని వైసీపీ మొండిపట్టుదలతో ముందుకెళ్లిందని, ఆ పట్టుదలకు జనం ఓటుతో సమాధానం చెప్పారని గుర్తుచేశారు. అమరావతిని వైసీపీ నాశనం చేయాలని చూస్తే.. మేము అమరావతినే రాజధానిగా చేసి శాసనం చేశామన్నారు. రాజధాని ఉంటేనే ఏపీకి భవిష్యత్తు ఉంటుందని సంకల్పించి, రాష్ట్రం మధ్యలో రాజధానిని ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమన్నారు సీఎం చంద్రబాబు. అమరావతి అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. అలాగని రాష్ట్రంలో ఇతర ప్రాంతాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయబోమన్నారు. తిరుపతి, విశాఖ ప్రాంతాలను కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నామని సీఎం వెల్లడించారు. విభజన సమయంలో రాజధాని లేక పరిపాలన చేసేందుకు ఎక్కడ కూర్చోవాలో కూడా తెలియని పరిస్థితి ఉందని, నాడు ఒక ప్రభుత్వ అధికారి కార్యాలయమే తన పాలనా కార్యాలయం అయిందని గుర్తుచేసుకున్నారు.ఎన్నికల్లో ఓడిపోయి 11 సీట్లకే పరిమితమైనా వైసీపీకి బుద్ధిరావడం లేదని, ఇప్పుడు కూడా రాజధానిని నిర్ణయించే అధికారం పార్లమెంటుకు లేదంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఇలా మాట్లాడేవారికి ఏం సమాధానం చెప్పాలో కూడా అర్థంకావట్లేదన్నారు. నాడు సైబరాబాద్ ను అభివృద్ధి చేస్తామన్నపుడు కూడా అక్కడేం ఉందని ఇలాగే విమర్శించారని, ఇప్పుడదే సైబరాబాద్ హైదరాబాద్ అభివృద్ధిలో కీలకంగా మారిందన్నారు. మనవాళ్లే మనకు ఉనికి లేకుండా చేయాలని చూడటం చాలా దారుణమన్నారు. బెదిరించి రాష్ట్రాలకు పెట్టుబడులు రాకుండా చేయాలని చూస్తున్నారన్నారు. ప్రపంచంలో ఎవరూ సింగపూర్ పై అవినీతి ఆరోపణలు చేయలేదని, అలాంటిది ఒక అవినీతి పార్టీ వాళ్లపై ఆరోపణలు చేసి రాష్ట్రం నుంచి తరిమేసిందని దుయ్యబట్టారు.తెలుగు రాష్ట్రాలు విడిపోయినంత మాత్రాన తెలంగాణకు తానెప్పుడూ వ్యతిరేకం కాదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సమైఖ్యాంధ్రప్రదేశ్ కు 9 ఏళ్లు సీఎంగా పనిచేసిన అనుభవం తనకు ఉందని, ఆ అనుభవంతోనే పోలవరంలో 9 మండలాలను విలీనం చేయించానన్నారు. ఆ మండలాలను విలీనం చేయకపోతే ప్రమాణం చేయనని చెప్పానన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసమే హైదరాబాద్ ను అభివృద్ధి చేశామన్నారు. తెలంగాణ ప్రజల గౌరవాన్ని పోగొట్టుకునే పనిని ఎన్నడూ చేయనని చంద్రబాబు తెలిపారు. అమరావతికి చట్టబద్ధత కల్పించడం ప్రజల విజయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం సీఎం మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ అమరావతిని నాశనం చేయాలని చూస్తే తాము శాసనం చేశామని చెప్పుకొచ్చారు. పార్లమెంట్ ఉభయ సభల్లోనూ అమరావతికి చట్టబద్ధత లభించడం ప్రజా విజయమన్నారు. రెండు సభల్లోనూ 35 మంది వరకు ఎంపీలు అమరావతికి మద్దతుగా మాట్లాడారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు 5 కోట్ల మంది ప్రజల తరపున సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. దేశం మొత్తానిది ఒక దారైతే... తమదో దారి అన్నట్లు వైసీపీ వ్యవహరించిందని సీఎం విమర్శించారు. రాష్ట్రం, దేశం నాశనమైనా పర్వాలేదు.. తమకు స్వార్థ రాజకీయమే ముఖ్యమన్నట్లుగా వైసీపీ వ్యవహరించిందని ఆరోపించారు.తెలంగాణ తన బ్రెయిన్ చైల్డ్ అని.. తెలుగుదేశం పార్టీని అక్కడే స్థాపించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణకు తాను వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ విషయంలో ఏడు మండలాలను ఏపీలో కలిపితేనే సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. తనకున్న అనుభవం, కేంద్ర సహకారంతో ఆ ఏడు మండలాలు ఏపీలో కలిశాయని తెలిపారు. ఆ ఏడు మండలాలు కలిపితేనే పోలవరం సాకారమవుతుందని కేంద్రం గుర్తించిందన్నారు.శివరామకృష్ణన్ కమిటీ నివేదిక ఆధారంగా గుంటూరు - విజయవాడ మధ్య రాజధాని ఉంటే బాగుంటుందని అందరూ అన్నారని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రం మధ్యలో ఉన్న ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ ప్రాంతానికి రాజకీయ, సాంస్కృతిక ప్రాధాన్యం ఉందన్నారు. సమృద్ధిగా నీరు, సారవంతమైన భూములు ఉన్నాయని చంద్రబాబు వివరించారు. ఆనాడు అసెంబ్లీలో వైసీపీ కూడా రాజధానిని సమర్థించిందని... కనీసం 30 వేల ఎకరాలు ఉండాలని జగన్ చెప్పారని తెలిపారు. గుంటూరు - విజయవాడ మధ్యలోనే రాజధానిని ఏర్పాటు చేయాలని ఆనాడు జగన్ అన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు.'నా చేతిలో డబ్బులు లేవు.. కానీ నూతన రాజధాని నిర్మించాలనే సంకల్పం ఉంది' అని సీఎం చెప్పారు.

# అంతర్జాతీయ పర్యాటక హబ్‌గా మారుతున్న ఆంధ్రప్రదేశ్!"

కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది:మంత్రి కందుల దుర్గేష్ రాజధానిపై జగన్ వక్రబుద్ధి మారలేదు.. 'మావిగన్' అనే పిచ్చి ప్రతిపాదనే దానికి నిదర్శనం:మంత్రి కందుల దుర్గేష్ జగన్ చంచల మనస్తత్వాన్ని చూసి దేశమంతా నవ్వుకుంటోంది:మంత్రి కందుల దుర్గేష్ వైసీపీ వ్యతిరేకించినా.. దేశంలోని 40కి పైగా పార్టీలు అమరావతికి జై కొట్టాయి:మంత్రి కందుల దుర్గేష్ సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్టుదలతోనే అమరావతికి ఈ స్థాయి గుర్తింపు:మంత్రి కందుల దుర్గేష్ సందిగ్ధత తొలగింది.. ఇక అమరావతికి అంతర్జాతీయ పెట్టుబడుల వెల్లువ ఖాయం:మంత్రి కందుల దుర్గేష్ వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతాం:మంత్రి కందుల దుర్గేష్ ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని పార్టీలకు ప్రత్యేక కృతజ్ఞతలు:మంత్రి కందుల దుర్గేష్ కొత్త ఆర్థిక సంవత్సరం ఆరంభంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో నిధుల సాధనే లక్ష్యంగా, అభివృద్ధి పనుల ఆమోదమే మార్గంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేపట్టిన ఢిల్లీ పర్యటన విజయవంతమైంది. గురువారం న్యూఢిల్లీలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను ఆయన నివాసంలో మంత్రి దుర్గేష్ కలిశారు. ఈ కీలక భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పర్యాటక, సాంస్కృతిక ప్రాజెక్టులపై కూలంకషంగా చర్చించారు.రాష్ట్రంలో ఐకానిక్ పర్యాటక కేంద్రాలు, ఆధ్యాత్మిక సర్క్యూట్‌ల బలోపేతం కోసం మంత్రి కందుల దుర్గేష్ చేసిన విన్నపాన్ని కేంద్రం ఆమోదించింది. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక మౌలిక సదుపాయాల బలోపేతానికి రూ. 915 కోట్ల విలువైన 9 కొత్త ప్రాజెక్టులతో పాటు, తెలుగు భాష మరియు కళల పరిరక్షణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న 6 కీలక సాంస్కృతిక ప్రాజెక్టులపై చర్చించగా కేంద్రం సానుకూలంగా స్పందించింది. గతంలో మంత్రి కందుల దుర్గేష్ చేసిన కృషి ఫలితంగా శాస్కి, ప్రసాద్, స్వదేశీ దర్శన్, సిబిడిడి వంటి పథకాల కింద రాష్ట్రానికి ఇప్పటికే మంజూరైన 8 పర్యాటక ప్రాజెక్టులకు రూ. 430 కోట్లు కేంద్రం మంజూరు చేయగా వాటి పురోగతిని వివరించి త్వరితగతిన నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేయాలని అభ్యర్థించగా సానుకూలంగా స్పందించారు. మంత్రి దుర్గేష్ ప్రతిపాదనల పట్ల కేంద్ర మంత్రి షెకావత్ సానుకూలంగా స్పందిస్తూ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం పట్ల మంత్రి దుర్గేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ మేరకు కూటమి ప్రభుత్వం పర్యాటక రంగాన్ని ఆర్థిక చోదక శక్తిగా మార్చేందుకు కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈ కొత్త ఆర్థిక సంవత్సరంలో మంత్రి కందుల దుర్గేష్ నూతన ప్రాజెక్టుల సాధన దిశగా చేసిన ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయి.

**ఆధ్యాత్మిక పర్యాటకం:** ప్రసాద్ పథకం కింద మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం (రూ. 95.18 కోట్లు), అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయం (రూ. 213.72 కోట్లు), వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయం (రూ. 120 కోట్లు), కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం (రూ. 36 కోట్లు), నెల్లూరు గృహ మల్లేశ్వర స్వామి ఆలయం (రూ. 48.95 కోట్లు) అభివృద్ధికి నిధులు కోరారు.

**బీచ్ మరియు ప్రకృతి పర్యాటకం, చారిత్రక ప్రాధాన్యత:** మచిలీపట్నంలో వైబ్రెంట్ బీచ్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ. స్వదేశ్ దర్శన్ 2.0 కింద 120.04 కోట్లు, లంబసింగిలో పర్యాటక అనుభూతిని మెరుగుపరిచే పనులకు రూ. 99.87 కోట్లు, బౌద్ధ క్షేత్రాల వద్ద టెంట్ సిటీల ఏర్పాటుకు రూ. 77.32 కోట్లు, లేపాక్షిలో పర్యాటక సౌకర్యాలు,సాంస్కృతిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ. 103.05 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**సూర్యరాయ నిఘంటువు:** 1936-1974 మధ్య ఎనిమిది సంపుటాలుగా వెలువడిన 'సూర్యరాయాంధ్ర నిఘంటువు' తెలుగు భాషా చరిత్రలో ఒక అద్భుతమైన గ్రంథమని, ఇందులో 1.1 లక్షలకు పైగా పదాలు ఉన్నాయని, పాత కాలపు ముద్రణ పద్ధతుల వల్ల ప్రస్తుతం ఇది చదువరులకు కష్టంగా మారిందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచన మేరకు తెలుగు భాషా వారసత్వ సంపద అయిన 'సూర్యరాయ నిఘంటువు'ను ఆధునిక సాంకేతికతతో, కొత్త ఫాంట్లతో తో పునర్ముద్రించాలని కేంద్ర మంత్రితో చర్చించగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇప్పటికే సూత్రప్రాయ అంగీకారం వచ్చినప్పటికీ కార్యరూపం తీసుకొచ్చేందుకు మంత్రి దుర్గేష్ తీసుకున్న చర్యలు సఫలీకృతమవుతున్నాయి.

## గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా ఇప్పుడూ ప్రవర్తిస్తామంటే ఊరుకునేది లేదు

అధికారులతో మంత్రి నిమ్మల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంచనాల తయారీపై ఇరిగేషన్ అధికారులు అలసత్వం ప్రదర్శించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏప్రిల్, మే నెలల్లో చేయాల్సిన పనులకు సంబంధించి ఇంకెప్పుడు అంచనాలు రూపొందిస్తారని సీఈలను మంత్రి ప్రశ్నించారు.గతంలో ఏప్రిల్, మేలో చేసే పనులకు జూన్‌లో అనుమతులు ఇచ్చేవారని.. గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా ఇప్పుడూ ప్రవర్తిస్తామంటే ఊరుకునేది లేదన్నారు. ఇరిగేషన్ అధికారులు ఇకనైనా తీరు మార్చుకోవాలని మంత్రి నిమ్మల హితవు పలికారు. ఆదివారం సాయంత్రంలోగా అంచనాలు సమర్పించాలని సీఈలకు ఆదేశాలు జారీ చేశారు. గడువులోగా అంచనాలు సమర్పించని సీఈలు సోమవారం నాడు అమరావతి సచివాలయానికి వచ్చి సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికలు తీయకపోవడంతో సాగునీరందక గత ఐదేళ్ల పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చాక అత్యవసర పనుల కింద నిధులు కేటాయించి, చివరి ఎకరం వరకూ సాగు నీరందించేలా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి నిమ్మల పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఆదేశాలతో కాలువల మరమ్మతు పనులు చేపట్టామని మంత్రి వెల్లడించారు. ఈ సమావేశానికి ఈఎన్సీ నరసింహమూర్తి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీఈలు, ఆ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.హజరైన ఈఎన్సీ నరసింహమూర్తి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఈలు మరియు ఇతర ఉన్నతాధికారులు.నియోజకవర్గాల వారీ కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత, పనుల అంచనాల తయారీపై సమీక్ష.అంచనాల తయారీపై ఇరిగేషన్ అధికారుల అలసత్వంపై మంత్రి నిమ్మల సీరియస్.ఏప్రియల్, మే నెలలో మాత్రమే చేసే పనులకు ఇంకెప్పుడు అంచనాలు రూపొందిస్తారని సిఈలను ప్రశ్నించిన మంత్రి నిమ్మల.గతంలో ఏప్రియల్, మే లో చేసే పనులకు జూన్ లో అనుమతులు ఇచ్చే వారు.గతంలో ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా కాకుండా, ఇరిగేషన్ అధికారులు తీరు మార్చు కోవాలన్న మంత్రి నిమ్మల.ఆదివారం సాయంత్రంలోగా అంచనాలు సమర్పించాలని సిఈలకు ఆదేశాలు.గడువులోగా అంచనాలు సమర్పించని సిఈలు సోమవారం అమరావతి సచివాలయం కి వచ్చి సంజాయిషీ ఇచ్చుకోవాలని హెచ్చరించిన మంత్రి నిమ్మల.కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికలు తీయకపోవడంతో సాగునీరందక గత 5ఏళ్ళపాలన లో రైతులకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఒకేసారి 30 నుంచి 40 శాతం ఫీజులు పెంచి విద్యార్థుల తల్లిదండ్రులను ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు దోపిడీ చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## రాజధాని విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీది స్పష్టమైన వైఖరి

మరియు ముఖ్య నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ, పార్టీ వ్యవస్థాపక అంశాలు, ప్రజా సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై కీలక దిశానిర్దేశం చేశారు.రాజధాని విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీది స్పష్టమైన వైఖరి, చంద్రబాబుకు రాజధాని పూర్తి చేయాలన్న ఉద్దేశమే లేదు, ఆ పేరుతో శాశ్వతంగా ఎలా దోచుకోవాలన్నదే ఆయన ప్లాన్. మనం గతంలో విశాఖను గ్రోత్ కారిడార్‌గా అనుకున్నాం, అమరావతిని గుదిబండలా మార్చే ప్రయత్నాన్ని చంద్రబాబు చేస్తున్నారు, జగన్ గారు చెప్పినట్లు మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు రియల్ క్యాపిటల్ గా గ్రోత్ కారిడార్‌గా మెగా సిటీగా మారుతుంది. ఆర్గానిక్ గ్రోత్ ఉంటుంది. ఇది మంచి ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు. రాయ్‌పూర్, నోయిడాలు ఎన్ని ఏళ్ళయినా ప్రజా రాజధానిగా లేవు, చంద్రబాబు అమరావతి కోసం చేస్తున్న అప్పు ఎప్పటికి తీరుతుందో తెలీదు, కానీ జగన్ గారు ప్రతిపాదిస్తున్న ప్లాన్ బి అమరావతిలో పదో వంతు ఖర్చు పెడితే చక్కటి రాజధాని సిద్ధమవుతోంది, అంతేకాదు అందులో కొంత డబ్బుతో రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలో ప్రాజెక్టులు పూర్తిచేయవచ్చు, ఇదంతా జగన్ గారు ఆలోచిస్తుంటే దానిని పక్కదోవ పట్టించడానికి నిన్నంతా టీడీపీ నాయకులు డ్రామాలు నడిపారు. పార్లమెంట్‌లో, ఉద్దండరాయునిపాలెంలో మట్టి కుప్పవద్ద దండాలు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారు. పార్లమెంట్‌లో వైఎస్సార్‌సీపీ ఎంపీలు చక్కగా మాట్లాడి రాష్ట్రం గురించి, రాజధాని గురించి చెప్పారు, జగన్ గారు చెప్పిన ప్రతి మాట గ్రామగ్రామానికి వెళ్ళాలి, రాజధాని పేరుతో చంద్రబాబు చేస్తున్న అప్పులు అంతులేకుండా పోయాయి, ఇక దానికి వడ్డీల సంగతి సరేసరి, కానీ జగన్ గారు ఏది సాధ్యం, ఏది అసాధ్యం అనేది వివరించారు. ఆచరణాత్మకంగా మనం చేయగలిగేది జగన్ గారు స్పష్టంగా చెప్పారు, చంద్రబాబు మాత్రం వేల ఎకరాల భూసమీకరణ, భూసేకరణలపై ప్రజల్లో చర్చ జరగాలి. రాజధాని పేరుతో చంద్రబాబు దింపుతున్న ఊబిలో దిగకుండా ప్లాన్ బి పేరుతో జగన్ గారు చెప్పిన ప్రణాళికపై విస్తృతంగా ప్రజల్లో చర్చ జరగాలి. ఈరోజు కూడా అమరావతి నిరంతర ప్రక్రియ అంటున్నారు చంద్రబాబు, అంటే దానిని కామధేనువులా దోచుకోవాలన్నదే అతని ప్లాన్, ఈ విషయంలో అన్ని ప్రాంతాల ప్రజల మధ్య చర్చ జరగాలిపరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా ఉన్న బి.ఆర్. నాయుడు అనైతిక కార్యకలాపాలు, ఆయన ఉపయోగిస్తున్న భాష తిరుమల పవిత్రతను రోజురోజుకీ దిగజార్చుతున్నాయి. ఈ అంశంపై చంద్రబాబు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, ఏమి లేనట్లుగా వ్యవహరిస్తూ తిరుమలలో కార్యక్రమాలు నిర్వహించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నప్పటికీ ప్రభుత్వంలో చలనం కనిపించడం లేదు.

## దేశ ప్రతిష్టను దెబ్బతీయడానికి కాంగ్రెస్, వామపక్షాల కుట్రలు

టీ20 ప్రపంచకప్‌లో శాంసన్ కనబరిచిన అద్భుతమైన ఆటతీరును ఆయన కొనియాడారు. కేరళ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని, కీలకమైన నాకౌట్ మ్యాచ్‌లలో శాంసన్ చూపిన ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, పట్టుదల అమోఘమని అన్నారు. జట్టుకు అవసరమైనప్పుడు అత్యుత్తమ ప్రదర్శన చేసేవాడే నిజమైన ఆటగాడని ఆయన అభివర్ణించారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం క్రికెట్ సీజన్ నడుస్తోంది. కేరళ ప్రజలు కూడా సంజూ శాంసన్ ప్రదర్శన నుంచి నేర్చుకోవాలి. ప్రపంచకప్‌లో శాంసన్ ఆటతీరును మనం చూశాం. టోర్నమెంట్‌లో కీలకమైన నాకౌట్ దశ వచ్చినప్పుడు, అతని ప్రదర్శన అకస్మాత్తుగా శిఖర స్థాయికి చేరింది. టోర్నీ ఆరంభం నుంచి ముగింపు వరకు అతని ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతూనే ఉన్నాయి. జట్టుకు అతని అవసరం అత్యంత ఎక్కువగా ఉన్నప్పుడు, అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చాడు. ఇదే నిజమైన ఆటగాడికి ఉండాల్సిన లక్షణం" అని తెలిపారు.2026 టీ20 ప్రపంచకప్‌లో భారత్ విజేతగా నిలవడంలో సంజూ శాంసన్ కీలక పాత్ర పోషించాడు. ఈ టోర్నీలో మొత్తం 5 ఇన్నింగ్స్‌లలో 80.25 సగటు, 199.37 స్ట్రైక్ రేట్‌తో 321 పరుగులు సాధించి "ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్" అవార్డును గెలుచుకున్నాడు. ఇందులో 27 ఫోర్లు, 24 సిక్సులు ఉన్నాయి. ఈ ప్రదర్శనతో ఒకే టీ20 ప్రపంచకప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా విరాట్ కోహ్లీ (2014లో 319 పరుగులు) రికార్డును శాంసన్ అధిగమించాడు.టోర్నీ ఆరంభంలో రెండు మ్యాచ్‌లలో పెద్దగా రాణించకపోయినా, సూపర్-8 దశ నుంచి శాంసన్ చెలరేగిపోయాడు. వెస్టిండీస్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో అజేయంగా 97 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. ఆ తర్వాత సెమీఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 89, ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై మరో 89 పరుగులతో జట్టు విజయంలో ముఖ్య భూమిక పోషించాడు. కాంగ్రెస్, వామపక్షాలు మత ఛాందసవాద శక్తులతో చేతులు కలుపుతున్నాయని, సమాజాన్ని విభజించి, ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రతిష్టను దెబ్బతీయడానికి కుట్రలు సాగిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. గురువారం కేరళలో జరిగిన బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో మోదీ వర్చువల్‌గా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గాంధేయ సిద్ధాంతాన్ని వదిలేసిందని, మావోయిస్టు ముస్లిం లీగ్ కాంగ్రెస్‌గా మారిపోయిందని ధ్వజమెత్తారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌లు సొంత ఎజెండా కోసం సమాజంలో మనుషుల మధ్య చిచ్చుపెడుతున్నాయని ఆరోపించారు. అదే సమయంలో మన విశ్వాసాలను దెబ్బతీస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. అయ్యప్ప భక్తుల మనోభావాలను కించపర్చాయని విమర్శించారు. అయ్యప్ప ఆలయ బంగారం విషయంలో ఆ రెండు కూటములు నిజాయితీ లేకుండా వ్యవహరిస్తున్నాయని చెప్పారు. సహకార బ్యాంకుల్లో ఉన్న ప్రజల కష్టార్జితాన్ని దుర్?వినియోగం చేస్తున్నాయని ఆక్షేపించారు.పాలన, ఆరోగ్యం, పారిశ్రామికీకరణ తదితర 11 రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత..కీలకాంశాలుగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారు. అస్సాంలోని కర్బీ అంగ్లాంగ్ జిల్లా బోకాజాన్‌లో 'రైజోర్ ఇష్టాహార్'పేరుతో విడుదల చేసిన ఈ మేనిఫెస్టోలో యాంటీ కరప్షన్ కమిషన్ ఏర్పాటు, కార్పొరేట్ సంస్థలకు భారీ భూకేటాయింపులపై సిట్‌తో దర్యాప్తు, పోలీసు సిబ్బందికి వారాంతపు సెలవు తప్పనిసరి చేయడం వంటి హామీలు కూడా ఉన్నాయి. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే రాష్ట్రంలో ఇటీవల ఎన్నికల ప్రచార సభల్లో ప్రకటించిన ఐదు గ్యారంటీలకు ఇవి అదనం. అస్సాంలోని మొరాన్, మొటొక్, చుటియా, టై-అహోం, కొచ్-రాజ్'ంగ్షిలతోపాటు తేయాకు తోటల్లో పనిచేసే గిరిజనులకు ఎస్టీ హోదా కల్పించడం. టీ పరిశ్రమను ప్రధాన పరిశ్రమగా గుర్తించడం. టీ వర్కర్లకు పరిశ్రమల్లో మాదిరిగా కనీసం వేతనాలు, ఇతర ప్రయోజనాలను కల్పించడం.

# ఘనంగా బైబిల్ మిషన్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు







**డోన్ టౌన్, మార్చి 03,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలో గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక చర్చిల్లో యేసుక్రీస్తు త్యాగాలను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు, సామూహిక ఆరాధనలు చేపట్టారు. ఈ సందర్భంగా పాస్టర్లు, ప్రభువు మానవాళికి అందించిన ప్రేమ, కరుణ, శాంతి సందేశాలను విశదీకరించారు. బైబిల్ మిషన్ ఏవో రెవరెండ్ బందెల రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విశేష సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, అధికారుల క్షేమం, కూటమి పాలకుల విజయవంతమైన పాలన, దేశ రక్షణ కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొలవాలని ప్రార్థించారు.

# డోన్ సిఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు



**డోన్ టౌన్, మార్చి 03,(సీమ కిరణం న్యూస్):** గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకొని డోన్ పట్టణంలోని సి.ఎస్.ఐ చర్చిలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగిన ఈ ప్రార్థనల్లో విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .యేసుక్రీస్తు సిలువ వేయబడిన దినాన్ని స్మరించుకుంటూ నిర్వహించిన ఈ ప్రార్థనల్లో పాస్టర్లు ప్రత్యేక సందేశాలు అందించారు. మానవాళి పాప విమోచన కోసం యేసుక్రీస్తు చేసిన త్యాగాన్ని గుర్తు చేస్తూ ప్రేమ, క్షమ, త్యాగం అనే విలువలను ఆచరణలో పెట్టాలని వారు సూచించారు. ప్రార్థనల సమయంలో భక్తులు మౌనంగా ప్రార్థనలు చేసి ఆధ్యాత్మిక చింతనలో నిమగ్నమయ్యారు.ప్రార్థనల అనంతరం విశ్వాసులు సిలువ మార్గాన్ని స్మరించుకుంటూ భక్తిగీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రశాంత వాతావరణం నెలకొంది. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అన్ని వయస్సుల వారు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు

# చైర్మన్ ఆదేశాలతో వక్ఫ్ బోర్డ్ ఆస్తుల స్వాధీనం



**నెల్లూరు, ఆత్మకూరు ఏఎస్ పేట, ఏప్రిల్ 3(సీమ కిరణం న్యూస్) :** రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ హాజీ షేక్ అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు ఏఎస్ పేట మండలంలోని హసనాపురం, శ్రీకొలను గ్రామాలలో ఉన్న పీర్ల మాన్యం స్థలాన్ని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యదర్శి ఏఎస్ పేట దర్గా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ "ఈవో" షేక్ మొహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ షేక్ ఖుదావన్, జిల్లా వక్ఫ్ బోర్డ్ అధికారి షేక్ అలీ భాష ఇతర వక్ఫ్ బోర్డ్ అధికారులు పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు.సర్వే నెంబర్ 425,426లో 11 ఎకరాల 50 సెంట్లు స్థలాన్ని గుర్తించి వాటిని గత రెండు రోజుల నుండి జంగల్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ స్థలాలు లీజుకు కావలసిన వారు ఏఎస్ పేట దర్గా ఈవో కార్యాలయంలో లీజు దారులు తమ వివరాలు ఆధార్ కార్డుతో సాంప్రదించాలని ఈవో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాక్రాంతంలో ఉన్న వక్ఫ్ బోర్డ్ ఆస్తులను చైర్మన్ ఆదేశాల మేరకు గుర్తించి వాటిని పరిశీలించి స్వాధీన పరుచుకొని వక్ఫ్ బోర్డ్ ఆస్తుల్లో చేర్చడం జరుగుతుందన్నారు...

# హింసించినా క్షమించిన దయామయుడు క్రీస్తు




**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 03, (సీమకిరణం న్యూస్):** ఏ అపరాధము చేయకున్నా తనకు సిలువ శిక్ష విధించిన వారిని చూచి తండ్రి వీరేమీ చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించమని ప్రార్థన చేసిన దయామయుడు యేసుక్రీస్తు అనీ శ్రీమతి హెప్సీ కుమారి అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే ప్రత్యేక ఆరాధనలో భాగంగా స్థానిక ఆర్ ఎస్ కూడలిలోని యెహోవా షమ్మా చర్చిలో ఆమె క్రీస్తు సిలువలో పలికిన మొదటి మాట గురించి వివరించారు. అనంతరం మిగిలిన మాటల గురించి జయమ్మ, రజినమ్మ, ప్రసాద్, సోఫియా, సౌజన్య, సంధ్యా ప్రియాంక వివరించారు. షమ్మా చర్చి గాయక బృందం జయంతి, హెప్సీ, సురేఖ, శ్రీవేణి సిలువ గీతాలను ఆలపించగా, రవిబాబు, ఉత్తేజ్ సంగీత సహకారం అందించారు. చివరగా సీనియర్ సంఘ కాపరి డాక్టర్ బి. స్టీఫెన్ చార్లెస్ ముగింపు మాటలతో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ఆరాధన ముగిసింది.

# ఘనంగా జరిగిన శ్రీ లక్ష్మీ క్రీడో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుకలు.



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 03, (సీమకిరణం న్యూస్):** కర్నూల్ నగరం ఎస్వీ కాంప్లెక్స్ ఎదురుగా బి ఏ ఎస్ ఫంక్షన్ హాల్ నందు శ్రీలక్ష్మి క్రీడా గ్రూప్ ఆఫ్ స్కూల్స్, బి వి ఆర్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ హాజరయ్యారు విద్యార్థుల డాన్సులతో బిఏఎస్ ఫంక్షన్ హాల్ కేరింతలతో దద్దరిల్లింది. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ టి శ్రావణ లక్ష్మి మాట్లాడుతూ మేము పిలవగానే మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ రావడం చాలా సంతోషమన్నారు. మేము ఈ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ను తీసుకొని ఒక సంవత్సరం పూర్తయింది. మొదటి సంవత్సరమే ఈ వార్షికోత్సవ వేడుకలు ఇంత ఘనంగా జరగడం సంతోషకరమన్నారు. విద్యార్థుల డాన్సులు కనువిందు చేశాయన్నారు. అంతేకాకుండా విద్యార్థులు తరగతులలో ఎడ్యుకేషన్ పరంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్స్, మెమెంటోస్ ను అందించామన్నారు. ఉపాధ్యాయులకు కూడా సర్టిఫికెట్స్ ను అందించామన్నారు. మా స్కూలులో మొత్తం విద్యార్థులు 320 మంది ఉన్నారు. మా శ్రీ లక్ష్మి క్రీడో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో మంచి క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కార్తీక్, డివిఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ సుశీల, క్రీడో స్కూల్ ప్రిన్సిపాల్ కౌసర్, అకాడమిక్ కోఆర్డినేటర్ అంజి, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ బస్సులను తనిఖీ చేసిన

# పోలీస్ రవాణా అధికారులు





**నెల్లూరు, ఆత్మకూరు,ఏఎస్ పేట ఏప్రిల్ 3(సీమ కిరణం న్యూస్) :** ఏఎస్ పేట నుండి హైదరాబాద్ కు వెళ్లే ప్రైవేట్ బస్సులను శుక్రవారం పోలీస్, రవాణా, ఫైర్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్సులో ఉండాల్సిన సౌకర్యాలు బస్సు యొక్క కండిషన్ తదితర వాటిని పరిశీలించి డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ గంగాధర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి సూచనలతో ఇటీవల మార్కాపురంలో జరిగిన బస్సు ఘటనను దృష్టిలో పెట్టుకొని ఈ తనిఖీలు చేశామని బస్సు నిర్వాహకులు బస్సు కండిషన్ ను దృష్టిలో పెట్టుకొని బస్సుల్లో ప్రయాణించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని నిబంధనలు పాటించని బస్సు యజమానులు సిబ్బంది పై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆర్టిఓ రాములు మాట్లాడుతూ రవాణా శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఈ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందని దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో ఎలాంటి సౌకర్యాలు ఉండాలి ఏమేం ఉండాలి అనే వాటిని డ్రైవర్లకు సూచనలు చేశామని అప్పుడప్పుడు ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తూ ఉంటామని బస్సుల్లో ప్రయాణించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత బస్సు యజమానులు డ్రైవర్లు సూపర్వైజర్లపై ఉందన్నారు. అలా కాదని కండిషన్ లేని బస్సులు రోడ్డుపై తిప్పితే తనిఖీల్లో పట్టుబడితే అలాంటి బస్సులను సీజ్ చేసి యజమానులు సిబ్బంది పై కేసు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ అధికారి రమణయ్య, పేట ఎస్ఐ సైదులు ఆయా శాఖల సిబ్బంది బస్సు సూపర్వైజర్లు, డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు....

## ఘనంగా ఆర్.సి.యం చర్చిలో

# గుడ్ ఫ్రైడే వేడుకలు







**డోన్ టౌన్, మార్చి 03,(సీమ కిరణం న్యూస్):** పట్టణంలోని సాంజో స్కూల్ నందు శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు సాంజో స్కూల్ హెచ్ఎం నిషా ఫిలిప్స్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు సాంజో స్కూల్ నుండి ర్యాలీగా బయలుదేరి, ఫాదర్ క్సావేర్ వెలుపల ఏసుక్రీస్తు గురించి, ఏసుక్రీస్తు త్యాగాలను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకుంటూ పాదయాత్రగా బయలుదేరి పట్టణంలోని చిగురుమాను పేట ఆర్ సి ఎం చర్చి నందు ముగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మానవాళి పాప విమోచన కోసం ఏసుక్రీస్తు చేసిన త్యాగాన్ని గుర్తు చేస్తూ ప్రేమ, క్షమా, త్యాగం, అనే విలువలను ఆచరణలో పెట్టాలని, అలాగే ప్రతి ఒక్కరూ అందరితో కలిసిమెలిసి సోదర భావంతో అందరూ కలిసి ఉండాలని బైబిల్ లో ఏసుక్రీస్తు



తెలిపారని అన్నారు.

## అపరిచిత వ్యక్తులు, తెలియని వ్యక్తులతో

# డిజిటల్ లావాదేవీలు చేయవద్దు.

### ఏటీఎంల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్.

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 03 (సీమ కిరణం న్యూస్):** అపరిచిత వ్యక్తులు, తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దని , ఏటీఎం కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ జిల్లా ప్రజలకు శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. అపరిచిత వ్యక్తులతో ఎటిఎంల వద్ద లావాదేవీలు చేయకూడదన్నారు. అత్యవసరం ఉందని ఎవరైనా మీకు డబ్బులు ఇస్తాం , మాకు ఫోన్ పే లేదా గుగూల్ పే చేయండి. లేదా మేము ఫోన్ పే లేదా గుగూల్ పే చేస్తాం. మాకు డబ్బులు ఇవ్వండి అంటే అపరిచిత వ్యక్తులను నమ్మద్దన్నారు. ఎక్కడైనా వాళ్ళు దొంగపని చేసి ఉన్నట్లయితే మీ యొక్క బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేయబడతాయన్నారు. కావున ప్రజలందరూ ఎటిఎంల ద్వారా లేదా బ్యాంకుల ద్వారానే నేరుగా వెళ్ళి లావా దేవీలు జరుపుకోవాలన్నారు. అపరిచితులను నమ్మవద్దన్నారు. తెలియని వ్యక్తులకు ఎటిఎం నుండి డబ్బులు డ్రా చేసి ఇవ్వమని అడగవద్దన్నారు. ఎటిఎం కార్డులు మార్చి అపరిచిత వ్యక్తులు డబ్బులు కొట్టేస్తారన్నారు.

### ప్రజలు తప్పక పాటించాల్సిన జాగ్రత్తలు:

ఏటీఎం కేంద్రాల వద్ద అపరిచితుల సహాయం తీసుకోవద్దు. తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దు. పని చేయని ఎటిఎం ల వద్ద "అత్యవసరం" ఉందంటూ నమ్మించే వ్యక్తులను నమ్మవద్దు.

మీ బ్యాంక్ వివరాలు, ఓటీపీ లు ఎవరికీ ఇవ్వొద్దు.

అనుమానాస్పద వ్యక్తుల పై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

### సైబర్ మోసం జరిగితే వెంటనే:

1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి.

డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబరక్రైమ్ .గవర్నమెంట్ .ఇన్ లో



ఫిర్యాదు నమోదు చేయండి. ఒక గంటలోపు ఫిర్యాదు చేస్తే డబ్బు తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కర్నూలు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఇలాంటి మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# అప్పుడు విశాఖ.. ఇప్పుడు మావిగన్..

### బ్రహ్మానందాన్ని తలపిస్తున్న జగన్: గంటా

**ఉత్తరాంధ్ర ప్రతినిధి, ఏప్రిల్ 3(సీమ కిరణం న్యూస్): :** అధికారంలో ఉండగా విశాఖను రాజధానిగా ప్రకటించిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మావిగన్ ను రాజధాని చేయాలని యు టర్న్ తీసుకుని విశాఖను వదిలేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని విషయంలో జగన్మోహన్ రెడ్డి మాటలు మారుస్తూ ఊసరవిల్లిని మించిపోయారని పేర్కొన్నారు. అమరావతి రాజధానిగా స్వాగతిస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్ 2019 లో అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ పరిపాలన రాజధాని అంటూ మాట మార్చారన్నారు. తాజాగా మచిలీపట్నం - విజయవాడ - గుంటూరు (మావిగన్) ను రాజధాని చేయాలని ప్రతిపాదించారంటే విశాఖ వద్దని పరోక్షంగా చెప్పినట్టేనని పేర్కొన్నారు. ఆల్ ఫూల్స్ డే ఏప్రిల్ 1వ తేదీన మావిగన్ ను రాజధాని చేయాలనడం ఆయన మానసిక స్థితిపై అనుమానం రేకెత్తిస్తోందన్నారు. సినీ నటుడు బ్రహ్మానందం సినిమాలు తగ్గించిన లోటును జగన్మోహన్ రెడ్డి తన కామెడీతో భర్తీ చేస్తున్నారని చెప్పారు. అమరావతి రాజధాని బిల్లు లోక్ సభ, రాజ్య సభలలో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించగా.. వైసీపీ మాత్రమే వ్యతిరేకించి చరిత్రహీనంగా మారిందని తెలిపారు. అమరావతిపై మొదటినుంచి జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రాలకు అసలు రాజధానే అవసరం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. విశాఖ ఎయిర్ పోర్టు ఈగలు తోలుతుంటే భోగాపురంలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఎందుకని.. ఎర్ర బస్సు రాని భోగాపురానికి ఎయిర్ బస్సు ఎందుకని.. ప్రశ్నించిన జగన్ ఆ తర్వాత మాట మార్చి భోగాపురం ఎయిర్ పోర్టు రావడానికి కారణం తానేనని చెప్పుకోవడం ఆత్మవంచనగా వ్యాఖ్యానించారు. ఒరిస్సాలో లక్ష కోట్లతో స్టీల్ ప్లాంటు ఏర్పాటు చేసిన నిప్పాన్ అనకాపల్లి జిల్లాలో ఎందుకు ప్రతిపాదిస్తుందని వెటకారంగా ప్రశ్నించిన జగన్.. ఆ ప్లాంట్ కు శంకుస్థాపన చేయడంతో దావోస్ లో మిట్టల్ తో మాట్లాడి స్టీల్ ప్లాంట్ తీసుకువచ్చింది తానేనని చెప్పుకోవడం దిగజారుడుతనమన్నారు. గూగుల్ డేటా సెంటర్ విషయంలోనూ క్రెడిట్ చోరీకి పాల్పడ్డారని చెప్పారు. కూటమి నాయకులు పంచకర్ల సందీప్, చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, పీవీ నరసింహం, శాఖారి శ్రీనివాస్, లొడగల అప్పారావు, కంటుభుక్త రామానాయుడు, కాళ్ల నగేష్ కుమార్, మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సీఎల్ టెక్ విస్తరణ




హెచ్‌సీఎల్ టెక్నాలజీ..హైదరాబాద్‌లో నూతన సెంటర్‌ను ప్రారంభించింది. అంతర్జాతీయ క్లయింట్లకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌మిషన్ సొల్యూషన్స్ సేవలు అందించాలనే ఉద్దేశంతో నగరంలో కొత్తగా సెంటర్‌ను ఆరంభించినట్లు కంపెనీ సీఈవో, ఎండీ సీ విజయకుమార్ తెలిపారు. హై-టెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో 5 వేల మంది కూర్చోవడానికి వీలుంటుందన్నారు.

**విప్రో కన్స్యూమర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్**

హైదరాబాద్, జనవరి 21: విప్రో అనుబంధ సంస్థయైన విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ సంస్థ..హైదరాబాద్‌లో ఐవోటీ ఆధారిత ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. రాష్ట్రంలో అత్యాధునిక లైటింగ్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సెంటర్‌ను నెలకొల్పినట్లు, దేశంలో ఇది రెండో సెంటర్‌ని కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ అనూజ్ ధీర్ తెలిపారు.

# ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్!

### పరిచయం చేసే యోచనలో సెబీ

### గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టడానికే





గ్రే మార్కెట్ కార్యకలాపాల నిరోధానికి ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌ను పరిచయం చేసే యోచనలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఉన్నది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)లో కేటాయించిన షేర్లను ఇన్వెస్టర్లు వెంటనే అమ్ముకునేలా ఓ వ్యవస్థను తీసుకురావాలనుకుంటున్నట్టు సెబీ చైర్‌పర్సన్ మదాబీ పురీ బచ్ మంగళవారం ఇక్కడ తెలిపారు. తద్వారా గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టాలని చూస్తున్నట్టు చెప్పారు. రెండు అగ్రశ్రేణి ప్రాక్సీ అడ్వైజరీ సంస్థలు ఈ పనిలోనే నిమగ్నమయ్యాయని, త్వరలోనే ఓ పోర్టల్ ప్రారంభం కావచ్చన్నారు. సదరు లావాదేవీలన్నీ ఇందులో నిక్షిప్తమవుతాయని, కంపెనీల్లో పాలనాపరమైన ప్రమాణాలను నిర్వహించడంలోనూ ఇది దోహదపడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**సెబీ ఏం చెప్తున్నదంటే..**

ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున ఐపీవోలు వస్తున్న విషయం తెలిసిందే. అలాగే లిస్టింగ్ రోజున భారీ లాభాలనూ నమోదు చేస్తున్న సంగతీ విదితమే. కానీ దీనికి కారణం గ్రే మార్కెట్ కార్యకలాపాలేనని సెబీ అంటున్నది. ఐపీవో ముగిసిన దగ్గర్నుంచి షేర్లు స్టాక్ మార్కెట్లలో నమోదు కావడానికి మధ్య ప్రస్తుతం 3 రోజుల విరామం ఉంటున్నది. ఈ సమయంలో ఇన్వెస్టర్లు, ఆథరైజ్డ్ కాని డీలర్ల నడుమ అనధికార, నియంత్రణలేని క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటినే గ్రే మార్కెట్ కార్యకలాపాలుగా పేర్కొంటున్నారు. అందుకే అనధికారికంగా జరుగుతున్న ఈ లావాదేవీలకు.. మదుపరులు కోరుకుంటే సక్రమ రీతిలో ఎందుకు జరుగడానికి అవకాశం ఇవ్వొద్దని ఆలోచించామని బచ్ చెప్తున్నారు. ఐపీవోలో షేర్ల కేటాయింపు జరిగిందంటే అది లీగలేనని, వాటిని అమ్ముకునే హక్కు కొన్నవారికి ఉంటుందని చెప్పారు. అందులో భాగంగానే ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌కు అనుమతిచ్చే దిశగా వెళ్తున్నట్టు తెలిపారు.

## హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్

# టెక్ కొత్త డెలివరీ సెంటర్ ప్రారంభం..!




ప్రముఖ ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ హైదరాబాద్‌లోని తన గ్లోబల్ డెలివరీ ఫుట్ ప్రింట్ ను విస్తరిస్తున్నట్లు తెలిపింది. హైటెక్ సిటీలో 5000 మంది ఉద్యోగులు పని చేయగల సామర్థ్యం గల కొత్త సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. హైటెక్, లైఫ్ సైన్సెస్, ఫైనాన్సియల్ సర్వీసెస్‌కతీతంగా ప్రపంచవ్యాప్తంగా పలు పారిశ్రామిక క్లయింట్లకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌పర్మేషన్ సొల్యూషన్స్, క్లౌడ్ సొల్యూషన్స్ అందించడానికి ఈ కొత్త సెంటర్ ఉపకరిస్తుంది. హైటెక్ సిటీలో 3.20లక్షల ఎస్ఎఫ్టీ విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ న్యూ సెంటర్ ప్రారంభించింది. సుస్థిర వ్యాపార పద్ధతులకు కట్టుబడి సేవలందిస్తున్నట్లు తెలిపింది. 'అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు, అత్యంత నాణ్యతతో కూడిన ప్రతిభావంతులకు వేదిక హైదరాబాద్. లోకల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌కు అనుగుణంగా గ్లోబల్ క్లయింట్ బేస్‌కు సేవలందు అందుబాటులోకి తెస్తుందీ న్యూ సెంటర్' అని హెచ్‌సీఎల్ టెక్ సీఈఓ కం మేనేజింగ్ డైరెక్టర్ సీ విజయ్ కుమార్ తెలిపారు. 2007 నుంచి హెచ్‌సీఎల్ టెక్నాలజీ హైదరాబాద్‌లో సేవలందిస్తున్నది. కొత్త సెంటర్‌తోపాటు 8,500 మంది కూర్చుని పని చేసే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ), ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ), ఉస్మానియా యూనివర్సిటీల నుంచి వచ్చే ప్రతిభావంతులను నియమించుకుంటూ ఐటీ సేవలందిస్తోంది హెచ్‌సీఎల్ టెక్నాలజీస్.

## స్వల్పంగా పెరిగిన బంగారం ఫ్లాట్‌గా ముగిసిన వెండి



దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర స్వల్పంగా రూ.100 వృద్ధి చెంది రూ.82,100లకు పెరిగింది. ఆభరణాల తయారీలో వినియోగించే 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.100 వృద్ధితో రూ.81,700లకు చేరుకుంది. సోమవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,000, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.81,600 వద్ద స్థిర పడింది. మంగళవారం కిలో వెండి ధర ఫ్లాట్‌గా రూ.93,000 వద్ద కొనసాగింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.426 వృద్ధితో రూ.78,970లకు చేరుకుంది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది స్పందిస్తూ 'ఎంసీఎక్స్‌లో తులం బంగారం ధర లాభ పడి రూ.79 వేలకు చేరుకుంది. మెక్సికో, కెనడాల నుంచి దిగుమతులపై సుంకాలు పెంచుతామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన నేపథ్యంలో ఎంసీఎక్స్‌లో బంగారం ధర పెరిగింది' అని వ్యాఖ్యానించారు. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.188 (0.21 శాతం) పెరిగి రూ.91,630లకు చేరుకుంది. గ్లోబల్ మార్కెట్లలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 18.20 డాలర్లు (0.66 శాతం) పెరిగి 2,730.50 అమెరికా డాలర్లకు చేరుకుంది. బులియన్ మార్కెట్ నిపుణుల అంచనాల ప్రకారం మంగళవారం ట్రేడింగ్‌లో గతేడాది నవంబర్ ఆరో తేదీన జీవిత కాల గరిష్టాన్ని తాకి ప్రస్తుతం 2,725 డాలర్ల వద్ద నిలిచింది. తాజాగా సుంకాలు పెంచుతామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన అంతర్జాతీయంగా ట్రేడ్ వార్‌కు దారి తీస్తుందన్న ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. అలాగే ఈ ఏడాది రెండు సార్లు వడ్డీరేట్లను యూఎస్ ఫెడ్ రిజర్వ్ తగ్గిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇటీవల పెరిగిన యూఎస్ ట్రెజరీ బాండ్ల ధరలతో బులియన్ మార్కెట్ ధరల్లోనూ కరెక్షన్ నమోదవుతుందని తెలుస్తోంది. సిల్వర్ కామెక్స్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 31.10 డాలర్లు పలికింది. తాజాగా అమెరికాలో ఎటువంటి ఆర్థిక డేటా వెలువడలేదు. కానీ అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ విధానాల నిర్ణయాలపై వ్యాపారులు, ఇన్వెస్టర్లు దృష్టిని కేంద్రీకరించారని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. ట్రంప్ విధాన నిర్ణయాలను బట్టే బులియన్ మార్కెట్లో ఒడిదొడుకులు నెలకొంటాయని చెప్పారు.

# మార్కెట్‌కు ట్రంప్ సెగ

### మళ్లీ వాణిజ్య యుద్ధానికి తెరతీస్తారన్న అంచనాలు

### భారీ నష్టాల్లో దేశీయ సూచీలు

### సెన్సెక్స్ 1,235, నిఫ్టీ 320 పాయింట్లు డౌన్



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలకు లోనయ్యాయి. ఉదయం ఆరంభంలో లాభాల్లో కదలాడినా.. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,235.08 పాయింట్లు లేదా 1.60 శాతం కోల్పోయి 75,838.36 వద్ద ముగిసింది. ఒకానొక దశలోనైతే 1,431.57 పాయింట్లు పడిపోయింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 320.10 పాయింట్లు లేదా 1.37 శాతం దిగజారి 23,024.65 వద్ద స్థిరపడింది. గత ఏడాది జూన్ 6 తర్వాత ఈ స్థాయికి సూచీ రావడం ఇదే తొలిసారి. కాగా, ఇంట్రా-డేలోనైతే 367.90 పాయింట్లు పతనమైంది.

**ఇదీ సంగతి..**

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మళ్లీ వాణిజ్య యుద్ధానికి తెరతీస్తారన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌ను ఒక్కసారిగా దెబ్బతీశాయి. అగ్రరాజ్య రక్షణాత్మక ధోరణులతో ఇతర దేశాల ఆర్థికావకాశాలు క్షీణిస్తాయన్న భయాందోళనలు మదుపరుల్లోనూ చెలరేగాయి. ఫలితంగా స్టాక్ మార్కెట్లలో అలజడి చోటుచేసుకున్నది. నిజానికి ఎన్నికల ప్రచారంలోనే పొరుగు దేశాల నుంచి తమ దేశంలోకి దిగుమతయ్యే వస్తూత్పత్తులపై సుంకాలను 10 నుంచి 20 శాతం విధిస్తామని, చైనా నుంచి వస్తున్నవాటికైతే టారీఫ్‌లు 60 శాతంగా ఉంటాయని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడూ ట్రంప్.. సుంకాల సమరానికి కాలు దువ్విన సంగతి విదితమే. ఈ క్రమంలో ఇప్పుడూ అదే సంకేతాలు వస్తున్నాయి. వచ్చే నెల మొదలు కెనడా, మెక్సికోల నుంచి జరిగే దిగుమతులపై దాదాపు 25 శాతం సుంకాలు విధించే యోచనలో ఉన్నామని ట్రంప్ సోమవారం ప్రకటించారు. ఆ రెండు దేశాల నుంచి అమెరికాలోకి పెద్ద ఎత్తున అక్రమ వలసలు జరుగుతున్నాయని, నార్కోటిక్స్ వస్తున్నాయని ట్రంప్ ఆరోపిస్తున్నారు. వీటిని అరికట్టేందుకే సుంకాలను పెంచాలని చూస్తున్నట్టు చెప్పారు. మున్ముందు ఇతర దేశాలపైనా ట్రంప్ ఇదే దుందుడుకు వైఖరి ఉంటుందన్న అంచనాలొస్తున్నాయి.

**రంగాలవారీగా..**

రియల్టీ రంగ షేర్లు గరిష్ఠంగా 4.22 శాతం నష్టపోయాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్ 3.99 శాతం, సర్వీసెస్ 2.86 శాతం, పవర్ 2.63 శాతం, టెలికం 2.52 శాతం చొప్పున తగ్గాయి. జొమాటో షేర్ విలువ అత్యధికంగా 10.92 శాతం పడిపోగా.. ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లూ పతనమయ్యాయి. ఇక ఆసియా మార్కెట్లలో జపాన్, హాంకాంగ్ సూచీలు లాభపడగా.. చైనా, దక్షిణ కొరియా ఇండెక్స్‌లు నష్టపోయాయి. కాగా, విదేశీ సంస్థాగత మదుపరులు ఒక్కరోజే రూ.5,920 కోట్ల పెట్టుబడుల్ని వెనక్కి తీసుకున్నట్టు స్టాక్ ఎక్స్ఛేంజ్ గణాంకాలు చెప్తున్నాయి.

**మార్కెట్ విలువ డౌన్**


స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలతో ఆయా కంపెనీల మార్కెట్ విలువ కూడా అదే రీతిలో క్షీణించింది. ఈ ఒక్కరోజే మదుపరుల సంపద రూ.7.52 లక్షల కోట్లు ఆవిరైపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ. 7,52,520. 34 కోట్లు తరిగిపోయి రూ.4,24,07, 205.81 కోట్లు లేదా 4.90 ట్రిలియన్ డాలర్లకు పరిమితమైంది. బీఎస్ఈలో మొత్తం 4,088 షేర్లు ట్రేడ్ అవగా, 2,881 షేర్లు నష్టపోయాయి. మిడ్‌క్యాప్ 2 శాతం, స్మాల్‌క్యాప్ 1.94 శాతం చొప్పున నిరాశపర్చాయి.

**నష్టాలకు ప్రధాన కారణాలు**

- అమ్మకాల ఒత్తిడిలో మదుపరులు
- వాణిజ్య యుద్ధం దిశగా ట్రంప్ అడుగులు
- అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చిత వాతావరణం
- భారత్ నుంచి తరలిపోతున్న విదేశీ సంస్థాగత పెట్టుబడులు
- డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం

## ట్రంప్ సుంకాల ఎఫెక్ట్.. దేశీయ స్టాక్ మార్కెట్లలో

# రూ.7.52 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి..!




దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్లు భారీగా విక్రయానికి దిగడంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో ఇన్వెస్టర్ల సంపద రూ.7.52లక్షల కోట్లు హరించుకుపోయింది. మంగళవారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 1,235 పాయింట్లకు పైగా నష్టపోయింది. దీంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7,52,520.34 కోట్లు పతనమై రూ.4,24,07,205.81 కోట్ల (4.90 లక్షల కోట్ల అమెరికా డాలర్లు)కు చేరుకుంది. బీఎస్ఈలోని 4,088 షేర్లలో 2,881 స్టాక్స్ పతనం అయ్యాయి. కేవలం 1,106 షేర్లు లాభ పడితే, 101 స్టాక్స్ యధాతథంగా ముగిశాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 1,235.08 పాయింట్లు (1.60 శాతం) నష్టంతో 75,838.36 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 1,431.57 పాయింట్లు నష్టపోయి 75,641.87 పాయింట్ల కనిష్ట స్థాయికి పడిపోగా, తిరిగి 77,337.36 పాయింట్ల గరిష్టానికి చేరుకుంది. "దేశీయ స్టాక్ మార్కెట్లు సానుకూలంగా ట్రేడింగ్ సాగినా నష్టాలతోనే ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించే సుంకాలపై అనిశ్చితితో విదేశీ ఇన్వెస్ట్మెంట్ సంస్థలు, ఇన్వెస్టర్లు షేర్ల అమ్మకానికి దిగారు. దీనికి తోడు దేశీయ కార్పొరేట్ సంస్థల తృతీయ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు నిరాశ పరిచాయని స్టోక్‌బాక్స్ సీనియర్ టెక్నికల్ అనలిస్ట్ అమేయ రణదివే చెప్పారు. తృతీయ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు బలహీనంగా ఉంటడంతో ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జోమాటో షేర్లు 10.92 శాతం పతనం అయ్యాయి. బీఎస్ఈలో ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ తదితర స్టాక్స్ భారీగా నష్టపోయాయి. కేవలం అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు మాత్రమే లాభ పడ్డాయి. బ్రాడర్ మార్కెట్‌లో బీఎస్ఈ మిడ్ క్యాప్ రెండుశాతం, స్మాల్ క్యాప్ 1.94 శాతం నష్టపోయాయి. బీఎస్ఈలో రియాల్టీ 4.22 శాతం నష్టపోగా, తర్వాతీ స్థానాల్లో కన్జూమర్ డ్యూరబుల్స్ 3.99 శాతం, కన్జూమర్ డిస్క్రిషనరీ 2.90 శాతం, సర్వీసెస్ 2.86 శాతం, పవర్ 2.63 శాతం, టెలికమ్యూనికేషన్స్ 2.52 శాతం, యుటిలిటీస్ 2.35 శాతం నష్టపోయాయి. బీఎస్ఈలోని 13 సెక్టార్లు నష్టాలతోనే ముగిశాయి. రియాల్టీ, కన్జూమర్ డ్యూరబుల్ సెక్టార్లు అధిక ఒత్తిడికి గురయ్యాయి. ఇదిలా ఉంటే మంగళవారం కల్లా విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.5,920 కోట్ల విలువైన పెట్టుబడులు ఉపసంహరించారు.

# నా మొదటి సంపాదన రూ.10,000



ప్రముఖ పారిశ్రామికవేత్త, అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ తన వ్యాపార, పారిశ్రామిక ప్రస్థానాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. జీవిత అనుభవాలతోనే ఎవరికైనా వివేకం వస్తుందన్నారు. విజ్ఞానం మాత్రం బాగా చదివితేనే వస్తుందన్నారు. అహ్మదాబాద్‌లో అదానీ గ్రూప్ ఏర్పాటు చేసిన అదానీ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ జీవిత సత్యాలు చెప్పారు. కాలేజీ మానేసి 16 ఏళ్ల వయసులో కేవలం రైలు టిక్కెట్‌కు సరిపడా డబ్బులతో ముంబై చేరిన తాను ఎన్ని కష్టాలు పడిందీ వివరించారు. చిన్న వయసులోనే బతుకుదెరువు కోసం ముంబై చేరడం, అక్కడ ఒక వజ్రాల ట్రేడింగ్ కంపెనీలో చేరి మూడేళ్లలోనే ఆ వ్యాపారంలోని మెళకువలు ఆకళింపు చేసుకుని వజ్రాల ట్రేడింగ్ కోసం సొంత బ్రోకరేజీ సంస్థను ఏర్పాటు చేసిన విధానాన్ని వివరించారు. ఈ బ్రోకరేజీ వ్యాపారంలో 1981లో 19 ఏళ్ల వయసులో తొలి ట్రేడింగ్‌లోనే రూ.10,000 కమీషన్ సంపాదించిన విషయాన్నీ ఆయన వెల్లడించారు. 'ఒక జపాన్ కొనుగోలుదారుడితో నేను జరిపిన మొదటి ట్రేడింగ్ నాకు ఇంకా గుర్తుంది. ఆ తొలి ట్రేడింగ్‌లోనే నాకు రూ.10,000 కమీషన్ లభించింది. అప్పుడు నా వయసు 19 సంవత్సరాలు. ఒక ఔత్సాహిక వ్యాపారవేత్తగా అది నా తొలి ప్రయాణం' అన్నారు. అంచెలంచెలుగా ఎదిగా: ఆ తరువాత అహ్మదాబాద్‌కు తిరిగి వచ్చి తన అన్న కొనుగోలు చేసిన ఒక చిన్న పీవీసీ ఫిల్మ్ ఫ్యాక్టరీ నడపడంలో సహాయ పడడం, 1988లో సొంతంగా అదానీ ఎక్స్‌పోర్ట్స్ పేరుతో కమోడిటీస్ ట్రేడింగ్ సంస్థను ఏర్పాటు చేసి, అంచెలంచెలుగా ఎలా వివిధ వ్యాపారాల్లో ఎదిగిందీ అదానీ విద్యార్థులకు వివరించారు. జీవితంలో ఎన్ని అపజయాలు, ఎదురుదెబ్బలు తగిలినా ఎదగాలనే లక్ష్యం నుంచి నీరుగారి పోవద్దని విద్యార్థులను కోరారు. జీవితంలో ఎదగాలని కలలు కనడం సంపన్నులకు మాత్రమే పరిమితమైన సొత్తు కాదన్నారు.

## భారత్ నుంచి బ్రిటన్ దోచుకున్న సొమ్ము రూ.5,607 లక్షల కోట్లు

### అందులో సగం 10 శాతం సంపన్నుల చేతుల్లోకే..

### జూఆ డబ్బుతో లండన్ ఉపరితల భాగాన్ని

### 50 పౌండ్ల నోట్లతో నాలుగు సార్లు కప్పేయొచ్చు..




శతాబ్దకాలానికి పైగా భారత్‌ను పాలించిన బ్రిటన్ మన దేశ సంపదను భారీగా కొల్లగొట్టిన విషయం అందరికీ తెలిసిందే. భారత్ నుంచి బ్రిటన్ ఎంత మేర దోచుకుందనే విషయంపై ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ బయటపెట్టింది. 1765 నుంచి 1900 మధ్య కాలంలో జరిగిన వలస పాలనలో బ్రిటన్ మన దేశం నుంచి ప్రస్తుత విలువ ప్రకారం 64.82 లక్షల కోట్లు డాలర్లు (సుమారు రూ.5,607 లక్షల కోట్లు) దోచుకుందని ఆక్స్‌ఫామ్ తాజా నివేదిక అంచనా వేసింది. అందులో 52 శాతం.. అంటే 33.8 లక్షల కోట్ల డాలర్లు (రూ.2,924 లక్షల కోట్లు) 10 శాతం సంపన్నుల జేబుల్లోకే వెళ్లిందని నివేదిక పేర్కొంది. ఆ డబ్బుతో బ్రిటన్ రాజధాని లండన్ ఉపరితల భాగాన్ని 50 పౌండ్ల నోట్లతో నాలుగు సార్లు కప్పేయవచ్చని అంటోంది. ప్రస్తుతం యునైటెడ్ కింగ్‌డమ్‌లోని చాలావరకు కుబేర కుటుంబాల సంపద వలసపాలన సమయంలో ఆర్జించిందేనని రిపోర్టు పేర్కొంది. 1750లో ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో దాదాపు 25 శాతం వాటా భారత ఉపఖండానిదేనని, 1900 నాటికది 2 శాతానికి పడిపోయిందని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడించింది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com